

"గురూ ! నువ్వు కొంప కావా అన్నావ్ కదూ !" అంటూ వచ్చాడు రామారావు.

ట్రాన్స్ఫర్ అయి వచ్చిన ఆ వారం రోజుల్లోనూ అతిచనువుగా — ఏకవచన సంబోధన లోకి దిగింది రామారావు ఒక్కడే. నేను అప్పుడే ఆఫీస్ కొచ్చి, టేబిల్ దులిపి, చిందర వందరగా ఉన్న ఫైల్స్ అనబడే కాగితాలు గట్రా సర్దుతున్నా

తలెత్తి చూసి నవ్వి "అవును" అన్నాను.

మేనేజర్ గదిలోకి ఒకసారి తొంగిచూసి "ఈరోజు తెలవా ?" అన్నాడు.

"నేనింకా ఆ వింక్వయిరీ చెయ్యలేదు" అన్నాను నవ్వుతూ.

"అర్జయ్యా ! తెలవా ?" అన్నాడు అటుగా పోతున్న మెసెంజర్ని కేకేసి. వాడు చిన్న సైజ్ పోజిచ్చి-చేతిలో వున్న కాగితాల్ని చదవబోయిన పోజిచ్చి- "ఆఁ ఏమిటన్నారు ? అయ్యగారు ... తెలవూ !" అన్నాడు "ఆ మాత్రం తెలియదా? ఏం ఎక్కొంటెంట్ వయ్యా ?" అన్నట్టుగా చూస్తూ. అర్జయ్య అటుగా వెళ్ళగానే మళ్ళీ తిరిగాడు రామారావు.

"వరస్ట్ ఊరు బ్రదర్ ఇది. ఈ ఊళ్ళో కొంప దొరకడం బహు కష్టంస్మీ ! గత జన్మలో ఏ ముని కుమార్తెనో ప్రేమించగా— ఆ ముని ఆగ్రహించి శపిస్తే తప్ప ఈ ఊర్లో ఉద్యోగం చెయ్యం. — అదృరే ! స్టేట్ బ్యాంక్ కాలనిలో పదమూడో నెంబర్ ఇల్లు అద్దెకుంది. జేర్తావా ?" అన్నాడు.

ఈ ఊరు ట్రాన్స్ఫర్ అయివచ్చిన వారం రోజుల్లోనూ శ్రీమతి దగ్గర్నుంచి ముత్యాల్లాంటి మూడుత్తరాలొచ్చాయి.

"ఆరోగ్యం జాగ్రత్త ! త్వరగా యిల్లు చూడండి, వెంటనే తీసుకెళ్ళండి" అంటూ.

"థాంక్స్ బ్రదర్ ! నీ ఋణం ఈ జన్మలో తీర్చుకోను. అద్దెంత ? పోయి చూద్దామా ?" అన్నాను హుషారుగా.

"నువ్వు చూడవల్సిందేంలేదు. ఇల్లు సలక్షణంగా ఉంటుంది. అద్దెకూడా తక్కువకే యిప్పిస్తాను. నే నొకటి అడుగుతా — చెప్పు. నీకు సెంటిమెంట్స్ పిచ్చి వీక్కూ వా ?" అన్నాడు.

"అంటే ?..." అన్నా నాకు అర్థం కాక.

"లేవగానే అద్దం చూసుకోడం, శకునం చూసుకోడం, తుమ్మితే ఆగిపోడం, దేవతలూ—దెయ్యాలు వగైరా..." అన్నాడు.

"నాన్ సెన్స్—ఈ ట్వెంటీయత్ సెంచరీలో దెయ్యాలూ-దేవతలూ ఏమిటింకా" అన్నాను చిరాగ్గా.

"అలా తేలిగ్గా కొట్టి పారేయకు. పట్టపగలు నలుగుర్లో దెయ్యాలు లేవని బల్ల గుద్ది గట్టిగానే వాదిస్తావ్. అర్ధరాత్రి ఊరి చివర్న ఒక్కణ్ణి నుంచోపెట్టి 'ఇక్కడో ఆడది ఆత్మహత్య చేసుకుంది' అన్నాననుకో... అపుడు ఎక్కడలేని దెయ్యాలు నిన్ను ఆవరిస్తాయి. మొదట్లో ఆ యింట్లో జేరిన ఇద్దరూ అలా అన్నవాళ్ళే. జేరిన వారం రోజులకే 'బిచానా' ఎత్తేసారు. నువ్వు మూడోవాడివవుతావ్" అన్నాడు రామారావు నవ్వుతూ.

"రామారావ్! నువ్వేం మాట్లాడుతున్నావ్? తెలుగేనా !" అన్నా చిరాగ్గా.

"తెలుగే. స్పృహలో ఉండే— తాగొచ్చేం మాట్లాడంలేదు. గతంలో ఆ పదమూడో నెంబరు ఇంట్లో ఓ యువ దంపతు లుండే వారు. చిలకా గోరింకల్లా ఉండే ఆ దంపతుల్లో — గోరింక లేని సమయం చూసి చిలక వళ్ళంటుకొని చచ్చిపోయింది. ఆత్మహత్యని కొందరూ — ప్రమాదవశాత్తు అని కొందరూ కూసారు. ఆ తర్వాత గోరింక ఎక్కడో ఎగిరిపోయింది. ఆ చిలక మాత్రం తీరని కోరికలతో దయ్యమయి ఆ ఇంట్లో తిరుగుతోందని చుట్టుపక్కల వాళ్ళ కథనం" —రామారావు ఆగి నా మొహంలోకి చూసాడు.

నా మొహంలో అతడు ఊహించిన

సుప్రసిద్ధ, వాస్తుశాస్త్రానుభవ పరిశోధన ప్రవీణులు **శ్రీ యస్. మస్తాన్,** (పెదపాలప్రరు P.O. గుడివాడ తాలూకా కృష్ణాజిల్లా) గారిని సంప్రదించి, మీ అన్ని రకముల గృహనిర్మాణాది సమస్యలు, నూతన ఇండ్ల ప్లానులు, మీ స్వంత లేక అద్దె, స్థల గృహ వ్యాపార కట్టడ ప్లాను దోషముల యొక్క సర్వ అనర్థములను తొలగించుకొని సుఖించండి.

వధువు కావలెను

స్కూల్ ఫైనల్, ఐ. టి. ఐ. శిక్షణ, ప్రింటింగ్ ప్రెస్‌లో మెషిన్‌మన్, వయసు 25, నియోగి బ్రాహ్మణుడు, గోత్రం కాశ్యపస. ఇతనికి సామాన్య విద్యార్హతలుగల కన్య కావాలి. శాఖాభేదం లేదు. వివరాలకు:

రామచంద్రరావు, 1-9-34/1/1,
కమ్యూనిటీహాలు దగ్గర సందులో,
రాంనగరు, హైదరాబాదు—48.



భావాలేం కన్పడకపోవడంతో కొంత నిరాశ చెందాడు. నేను నవ్వుతూ మరింత ఉత్సాహంగా ముందుకు వంగి కూర్చున్నా.

"నీకా సెంటిమెంట్స్ లేకపోతే మరీ మంచిది. ముందు ఓ వారం రోజులు ఆ ఇంట్లో కాలక్షేపం చెయ్యి. నచ్చితే ఆ తర్వాత నీ అర్థాంగిని తీసుకొద్దువు గాని. ఏమంటావ్?" అన్నాడు.

"ఓ.కే!" అన్నాను నవ్వుతూ - చేతో 'థమ్స్ అప్' ఫోజ్ పెడ్తూ.

ఆసాయంత్రం ఆఫీస్ అవగానే రామారావు, నేనూ కల్సి పదమూడో నెంబర్ క్వార్టర్స్ యజమానిని కల్సుకున్నాం. పరిచయలయ్యాక వచ్చిన విషయం తెల్సుకొని 'విన్నాళ్ళంటాడీ వెర్రిబాగులోడు' అన్నట్లుగా చూసాడు మునలాడు. ఎవరూ రాని ఆ యింటికి అద్దె ఆయన తగ్గిస్తూంటే, మూడు నెలల అడ్వాన్స్ ఇవ్వబోయిన నన్ను చూసి ఆయన వింతగానూ, రామారావు చికాగ్గాను చూసారు. ఓ మూడొందలు అడ్వాన్స్ యిచ్చి అమావాస్య అయినా ఆ రోజే జేర్తానని చెప్పి బయట పడ్డాం.

* * *

కాలనీ కాబట్టి ఇళ్ళన్నీ క్రమశిక్షణ కల్గిన సైనికుల్లా బారులుతీరి వరుసగా ఉన్నాయి. ఊరుకు చివర తోటలు వరికి కట్టారాకాలనీ.

ఇల్లు చాలా చక్కగా ఉంది. ముందు వరండా, తర్వాత డ్రాయింగ్‌రూం, దాన్ని ఆనుకుని బెడ్‌రూం, దాని వెనుక కిచెన్ కం డైనింగ్ రూం కం స్టోర్ రూం. ఆవలి పక్క ఎటాచ్‌డ్ బాత్‌రూం కం టాయ్‌లెట్. దొడ్లో రెండు మామిడిచెట్లు, అడ్డదిడ్డంగా పెరిగిన కాల మొక్కలు ఉన్నాయి. వెనుక మొన్నీమధ్య తుఫాన్‌కు కూలిపోయిన ప్రహరీ గోడ. దాని నానుకొని మామిడితోట. చిన్న దైనా ఇల్లు చాలా పొందికగా ఉంది. నేనూ, సుజాత, బాబే కదా! మా ముగ్గుర్కి చక్కగా సరిపోతుంది. రామారావుకు మరోసారి మనస్సులోనే 'థాంక్స్' చెప్పుకున్నా.

ఇంటి ఓనరు తాలూకు పనిమనిషి అప్పుడే ఇల్లు వూడ్చి వెళ్ళింది. క్రొత్తగా అమర్చిన బల్బులన్నీ దేదీప్యమానంగా వెలుగుతున్నాయి. స్నానం చేసొచ్చి యింటి ఓనరు పంపిన మంచంపై నడుం వాల్చాను ఏం తోచడంలేదు. కాసేపు వరండాలో నుంచున్నాను. ఆ మసక వెల్తుర్లో చుట్టుప్రక్కల

డాక్టర్ల గురించి సందేహాలు

పశ్చిమ జర్మనీలో ప్రజలకు రోజు రోజుకు డాక్టర్లమీద నమ్మకం తగ్గిపోతున్నది. దేశంలోని రెండు కోట్లమందికి అంటే దేశ జనాభాలో మూడో వంతు ప్రజలకు డాక్టర్ల సామర్థ్యం మీద సందేహా లేర్పడుతున్నాయి. అసలు వారు దేనిని గురించి మాట్లాడుతున్నారో వారికితెలుసా? అని అడుగుతున్నారు. డాక్టర్లమీద నమ్మకం తగ్గటంచేత వీరు నాన్ మెడికల్ ప్రాక్టీషనర్సును సంప్రదిస్తున్నారు. అంతే కాదు, వీరే డాక్టర్లకంటే ఎక్కువగా శ్రద్ధ చూపిస్తున్నారని అంటున్నారు.

పదమూడో నెంబరు ఇల్లు

ఇళ్ళవాళ్ళు వరండాల్లో నుంచొని నే ఉన్న ఇంటికేసే చూస్తున్నట్లు కన్పించింది. బహుశ, వాళ్ళు ఈ దెయ్యాల కొంపలో చేరిన అమాయకుడెవరని ఆశ్చర్య పడ్తూ ఉండొచ్చు. నిజాన్కి వాళ్ళ అమాయకత్వాన్ని చూసి నేను జాలిపడాలి.

ఆకాశం మేఘావృతమైంది. నల్లని మబ్బులు గంభీరంగా కదులుతున్నాయి. తుంపర్లు ప్రారంభమయ్యాయి. గాలి గట్టిగా వీస్తోంది. గాలికి దుమ్ము వచ్చి కళ్ళలో పడటంతో యింట్లోకి కదిలాను. రానురాను వర్షం భారీగా తయారయ్యింది. ఉండుండీ మెరిసే మెరుపుల్లో కిటికీలోంచి వెనుక ఉన్న చేలూ, చెట్లూ వర్షంలో తడుస్తూ వింతో అందంగా కన్పిస్తున్నాయి. 'ఈ సమయంలో సుజాత దగ్గరుంటే వింత బాగుండును' అన్పించింది. అలా ఆలోచిస్తూండగానే, ఆ చల్లని వాతావరణంలో ఎపుడు పట్టేసిందో నిద్ర పట్టేసింది.

మెలుకువ వచ్చేటప్పటికి గదిలో లైట్లు లేవు. బహుశ, కరెంటు పోయుండాలి. వర్షం తగ్గినట్లుంది. చెట్లమీద కురిసిన వర్షం బొట్లు ఆకులమీద, క్రింద నీటిలోను పడి టప్‌టప్‌మని చప్పుడు విన్పిస్తోంది. కొండ మీద నుంచి బండరాళ్ళు దొర్లించినట్లు ఉండుండి ఉరుములు శబ్దం చేస్తున్నాయి. రేడియం డైల్ సరిగా పన్నెండు గంటలు చూపిస్తోంది. మెరుపులకాంతిలో వీధిగుమ్మం కేసి చూసి ఉలిక్కి పడ్డాను. తలుపులుబార్లా తీసున్నాయి. నిద్ర పోయేముందు వేశానోలేదో గుర్తులేదు. కొంపదీసి దొంగాడెవరూ దూర

లేదు కదా అన్పించింది. ఆ ఆలోచన రాగానే వళ్ళంతా గగుర్పొడిచింది. అంత లావు మనిషిని నా ఆలోచనకు నాకే ఆశ్చర్యమేసింది. గదులన్నీ బ్యాటరీ లైట్‌తో వెర్చిచేసి వీధి తలుపులు బిగించి వచ్చి మరల మంచం పై నడుంవాల్చా.

ఆలోచన్లు గజిబిజిగా ఉన్నాయి. అందరూ భయపడుతున్న ఈ యింటిని తనెందుకు తీసుకున్నట్లు? దెయ్యాల్ని చూడాలని చిన్నప్పట్నుంచి తనకున్న కుతూహలం, మొండి ధైర్యం తనతో ఆ పని చేయించింది. మొదట్నుంచి తన కొక విధమైన మొండి పట్టుదల ఎక్కువ. ఆ అలవాటు కొద్దీ చిన్నప్పుడు తాతయ్య రాత్రిళ్ళు వీధి అరుగు మీద కూర్చోపెట్టుకొని చెప్పే దెయ్యాల కధలను తను ఖండించేవాడు. హైస్కూలు చదువు తను పట్నంలో చదివేటప్పుడు రోజూ శ్మశానం దగ్గరగా నడిచి వెళ్ళనల్సి వచ్చేది ఆ రోజుల్లోనే స్నేహితులతో పందెం వేసి అర్ధరాత్రి శ్మశానానికి వెళ్ళి కూర్చున్నాడు తను. ఆ దెయ్యాలేమిటో ఉన్నాయన్న వాళ్లకే కన్పిస్తాంటాయి. లేవన్న తన కెందుకు కన్పించవో!

కిరుమన్న శబ్దంతో ఆలోచన్లు ఆపి అటువైపు చూసాను. కిటికీ తలుపులు బార్లా తెరుచుకొని గాలి విపరీతంగా వీస్తోంది. లేచి వెళ్ళి తలుపులు వేసి వచ్చాను. వీధి తలుపులు దబ దబ బాదుతున్నారు. ఒక్క క్షణం ఆలోచించాను. ఇంత రాత్రి వచ్చేవాళ్ళెవరో అర్ధంకాలేదు. పైగా, తను ఈ ఇంట్లో చేరినట్లు ఇంకా ఎవర్కీ తెలియనే తెలియదు. ఎవరొచ్చి ఉంటారు?

తలుపులు ఇంకా బాదుతూనే ఉన్నారు. 'దెయ్యం' అనే ఊహ నాకే అవమానంగా తోచింది. తలుపులు తీద్దామనుకునేటప్పటికి బాదడం ఆగిపోయింది. వచ్చి మంచం మీద కూర్చున్నానో లేదో మళ్ళీ తలుపు చప్పుడు టార్చిలైట్ ఆన్‌చేసి తలుపు తీసా. గుమ్మం ఎదురుగా- గుమ్మానికి నిండుగా- గుమ్మం కంటే ఎత్తుగా ఆజానుబాహుడైన విగ్రహం నించొనుంది.

"ఎవరు కావాలి?" అన్నాను సాధ్యమైనంత గట్టిగా.

"సుబ్బారావుగారిల్లిదేనా?" అన్నాడా వ్యక్తి.

"కాదు!" అన్నాను.

"క్షమించండి" అని వెనుదిరిగాడు.

ఆ వ్యక్తి అంతదూరం వెళ్ళేదాకా చూసి, తలుపేసుకొని నిర్భయంగా మంచం పై వాలాను

* * *

మర్నాడు రామారావు పిలుపుతో మెలుకువ వచ్చి తలుపు తీసా.

"గుడ్మార్నింగ్ బ్రదర్!" అన్నాడు రామారావు.

"రాత్రి సరిగా నిద్ర పటలేదనుకుంటాను" అన్నాడు తనే మళ్ళీ.

"శుభ్రంగా పట్టింది" అన్నా నవ్వుతూ.

"ఈజిట్? దెయ్యాలున్నా - లేకపోయినా వాటి ఆలోచన్లతో అయినా నిద్ర రాకూడదే" అన్నాడు.

రాత్రి జరిగింది చెప్పాను.

"సుబ్బారావు అని 18వ నెంబరు ఇంట్లో ఉంటున్నాడు. బహుశ 13 చూసి 18 అనుకొని ఉంటాడు" అన్నాడు రామారావు.

"కావొచ్చు" అన్నాను.

ఆ సాయంత్రం ఆఫీస్ అయిపోగానే రామారావు నాతోబాటు కాలనీకి వచ్చాడు

"అందరూ దెయ్యాలకొంప అంటోంటే నువ్వు స్వర్గసీమ అంటున్నావ్. ఈ రోజు నీతోబాటే ఉండి నేకూడా చూస్తే" అన్నాడు.

"తప్పకుండా. ఒక్కడ్నీ బోర్ కొటి ఛస్తున్నాను" అన్నాను.

భోజనాలయ్యాక చర్చ చాలావాటి మీదకు పోయింది. రాజకీయాలు, సిన్మాలు, క్రికెట్, ఉద్యోగాలు— అయ్యాక దెయ్యాల మీదకు మళ్ళించాడు రామారావు. రామారావుకు అవి ఉన్నాయనే నమ్మకంతోబాటు వాటి గురించి భయం కూడా ఎక్కువే ఉంది. అన్నిటినీ 'కాకమ్మ కథ'ల క్రింద కొట్టి పారేసి 'గుడ్ నైట్' చెప్పి మేను వాల్చా.

మంచి నిద్రలో వుండగా రామారావు తట్టి లేపాడు.

"ఏదో చప్పుడవుతోంది చూడు" అన్నాడు నెమ్మదిగా. చెవులు రిక్కించి విన్నాను. ఏదో గజ్జెల శబ్దంలా ఉంది.

"ఏమంటావ్?" అన్నాను.

"గజ్జెలు ఆడవాళ్ళు కట్టుకుంటారు. ఇంత రాత్రివేళ గజ్జెలు కట్టుకొని తిరిగే ఆడ మనుషులెవరు?" అన్నాడు రామారావు. అప్పటికే అతనికి అనుమానంగా ఉంది.

"ఏ రిక్షాకో మువ్వలు కట్టి ఉంటారు. సెకండ్ షో సిన్మా అయ్యాక ఇంటికి పోతూండొచ్చు. పడుక్కో" అన్నాను ముసుగు తన్ని.

రామారావుకు నిద్ర పట్టలేదనుకుంటా. లేచి గదిలో పచార్లు మొదలు పెట్టాడు. సరిగ్గా మళ్ళీ నాకు నిద్రపడుతున్న సమయంలో తట్టి లేపాడు చికాగ్గా "ఏమిటి?" అన్నాను.

"ష్! ఆ కిటికీలోంచి చూడు" అన్నాడు.

కిటికీ పెరటి వైపుకుంది. కిటికీలోంచి చూసా. ఏదో మానవాకారం తెల్లటి బట్టలు ధరించి పెరడు దాటి వెనుక మామిడి తోట లోకి ప్రవేశిస్తోంది. ఒక్క క్షణం ఆలోచించి, టార్చి తీసుకొని, పెరడు తలుపు తీయ



పోయాను. రామారావు ఒక్క గంతులో వచ్చి నా చెయ్యి పట్టుకున్నాడు.

"వద్దు. తలుపు తీయకు. దెయ్యం అయ్యుంటుంది. చాలా ప్రమాదం" అన్నాడు భయంగా చూస్తూ. అప్పట్కి ఆ ఆకారం

చాలా దూరం పోయుంటుంది. వచ్చి మంచం మీద కూర్చున్నా.

"బ్రదర్! దుస్సాహసం చెయ్యకు. అది



ఖచ్చితంగా దెయ్యం. చాలా ప్రమాదం" అన్నాడు రామారావు మళ్ళీ.

రామారావు కేసి చూశా. భయంతో వణికి పోతున్నాడు. ఒక్కడ్నీ ఈ యింట్లో వదలేస్తే గుండ ఆగిపోయి ప్రాణాలు వదిలేటట్టున్నాడు.

"నీకేం భయంలేదు, రామారావు! ఖంగారుపడకు" అన్నాను నవ్వుతూ.

రామారావు ధైర్యంగా ఊపిరి పీల్చుకొనే లోపల వీధి తలుపులు దబ దబ బాదిన శబ్దం అయ్యింది. రామారావు నాకేసి బిక్కు బిక్కుమంటూ చూశాడు.

"ఎవరది ?" అన్నా గట్టిగా.

శబ్దం ఆగిపోయింది.

కళ్ళతోనే రామారావుని ఖంగారు పడొద్దని సౌజ్ఞ చేసి, టార్చి తీసుకొని వీధి తలుపు వైపు వెళ్ళా. అంతలోనే డాబామీద టప టప రాళ్ళ వర్షం కురవడం ప్రారంభించింది.

నాలో నన్నగా అనుమానం ప్రారంభమయ్యింది. ఒకవేళ నిజంగా దెయ్యాలున్నాయా? లేకపోతే ఇంత అర్ధరాత్రి డాబాపై రాళ్ళు వేసే దెవరు అన్పించింది.

ఒక్కక్షణం తటపటాయించి నెమ్మదిగా వీధి తలుపు తోశా. అది కాస్త కీచుమంటూ తెరుచుకుంది. వెంటనే రాళ్ళవర్షం ఆగిపోయింది. నెమ్మదిగా బయటకు వచ్చి చూశా. దూరంగా ఒక ఆకారం వేగంగా వెళ్ళిపోతోంది. ఆ నడక ... ఆ నడక ... ఎక్కడో చూసినట్టు ... బాగా పరిచయం అయినట్టుగా వుంది. ఎక్కడ? ఎక్కడ చూశాను? సరిగా గుర్తు రావడంలేదు. వీధి ప్రహారీగోడ కేసి చూశా. తెరిచి ఉంది.

వెనక్కి తిరిగి గదిలోకి వచ్చా. రామారావు ముడుచుకు కూర్చున్నాడు. తలుపులన్నీ వేసి, రామారావు భుజం తట్టి "మరేం భయం లేదు" అన్నాను. "ఏమిటి ఆడపిల్లలా వణుకుతున్నావ్?" అని జోక్‌చేసి ముసుగు తన్ని పడుకున్నాను.

ఉదయం నేను లేచేటప్పట్కి రామారావు స్నానం గట్రా ముగించుకొని రెడీగా ఉన్నాడు. రాత్రి నిద్ర లేకపోవటం మూలంగా అనుకుంటా అతడి కళ్ళు ఎర్రగా వున్నాయి.

"గుడ్ మార్నింగ్" అన్నాను.

"గుడ్ మార్నింగ్. త్వరగా రెడీకా. వెంటనే ఈ దెయ్యాలకొంప ఖాళీచేసేద్దాం" అన్నాడు చాలా హడావుడిగా.

"ఇది దెయ్యాల కొంపే నంటావా!" అన్నాను నవ్వుతూ.

"కాక? రాత్రి హడావుడి చూశావుగా" అన్నాడు.

"నా కెందుకో ఇది ఇంద్ర భవనంలా ఉంది" అన్నాను రామారావుని ఏడ్పిస్తూ.

"నువ్వుంటే వుండు నాయనా! నేను మాత్రం రాను. తెల్లవార్లూ కంటిమీద కునుకులేదు" అన్నాడు చికాగ్గా.

* * *

ఆఫీసులో అడుగు పెట్టగానే "గుడ్ మార్నింగ్, సార్!" అంటూ అర్జయ్య ఎదురొచ్చాడు.

"ఏమిటి అలా ఉన్నావ్? ప్రొద్దునే గుర్రు మెక్కావా?" అన్నాను నవ్వుతూ.

"లేదు సార్! రాత్రి నిద్రలేదు... అదే సార్... సెకండ్ షోకు వెళ్ళా" అన్నాడు.

మధ్యాహ్నం లంచ్ టైంలో రాత్రి సంఘటనలన్నీ సినిమా రీళ్ళలా మనసులో మెదులుతూంటే ఆలోచిస్తూ కూర్చున్నా. రాత్రి ఆ ఆకారం నడక ఎక్కడో పరిచయమైనట్టుంది. "ఎవరిదబ్బా?" ఎంత ఆలోచించినా గుర్తుకు రావటంలేదు.

చిన్న ఆలోచన మెరుపులా మెరిసింది. ఈ రోజుతో ఈ పదమూడో నెంబరు యిల్లు మిష్టరీ తేలిపోవాలి.

మధ్యాహ్నం నుంచి శెలవ్ పెట్టా. రామారావుకి యింటి తాళాలిస్తూ "అర్జంటుగా మాఊరెళ్ళుతున్నాను. ఓ వారంరోజుల దాకా రాను" అన్నాను.

"నా కెందుకూ ఆ దెయ్యాల కొంప తాళాలు?" అన్నాడు ఓ మాదిరిగా మొహం పెట్టి.

"ఇంట్లో దెయ్యాలుంటే ఉండొచ్చుగానీ తాళం చెవుల్లో కూడా ఉంటాయా?" అన్నాను నవ్వుతూ!

"నీ ధైర్యానికి నా జోహార్లు గానీ-నన్ను చంపకు" అన్నాడు రామారావు చేతులు జోడించి. ఏమనుకున్నాడో ఏమో "సర్లే" అంటూ మూలుగుతూ తాళాలు తీసుకున్నాడు.

రామారావుకు 'గుడ్‌బై' చెప్పి, తిన్నగా మెయిన్ రోడ్డు ఎక్కాను. ఆటో కేకేసి బ్రోడీపేట పోనిమ్మన్నాను. విజయ్ భాస్కర్ ఇల్లు రాగానే ఆపి 'ఫేర్' యిచ్చి పంపేసా.

విజయ్ అప్పుడే వచ్చి ఉండాలి - కానిస్టేబుల్ మోటార్ సైకిల్ షెడ్లో పెడుతున్నాడు.

"అయ్యగారున్నారా ?" అన్నాను.

"ఉన్నారు సార్! కూర్చోండి" అన్నాడు కానిస్టేబుల్.

అంతలోనే "హల్లో!" అంటూ వచ్చాడు విజయ్.

"ఏరా ? ఇన్నాళ్ళదాకా మా యిల్లు పావనం చెయ్యడానికి తీరిక దొరకలేదా ?" అన్నాడు నవ్వుతూ.

కుశల ప్రశ్నలయ్యాక, వచ్చినపని చెప్పా.

కథంతా విని, గొల్లున నవ్వాడు.

ఇద్దరూ అలంకార్‌లో ఓ చెత్త తెలుగు సినిమాచూసి, సరిగా రాత్రి పదకొండు ప్రాంతాల్లో బయల్దేరాం. పదమూడో నెంబరు ఇంటి వెనుక మామిడి తోటలోకి వచ్చేటప్పటికి సరిగా పదకొండున్నర. చుట్టూ కటిక చీకటి, తడుముకుంటూ ఇంటి వెనుక భాగానికి వచ్చాం — కిటికీలోంచి చూసా. లోపల బెడ్‌రూం లైట్ కాంతిలో సన్నగా, లీలగా రెండు ఆకారాలు కన్పించాయి. ఉండుండి సీసాలు, గ్లాసులు చప్పుడు విన్పిస్తోంది. కళ్ళు బాగా నలుపుకుని చూసా. అంతకంటే మరేం కన్పించడంలేదు. అస్పష్టంగా మాటలు విన్పిస్తున్నాయి. విజయ్ కూడా వినడానికి ప్రయత్నిస్తున్నాడు.

కళ్ళు

కళ్ళు
నీళ్ళు వర్షిస్తాయి
నిరాశా, నిస్పృహ
మబ్బు లేసినపుడు—
కళ్ళు
పిడుగులు వర్షిస్తాయి
కసి, సంకల్పం
ఉరుము లురిమినపుడు—

— వెంపలి వెంకట శివప్రసాద్

"ఇదేటి బాబూ! ఇట్టాంటి సన్నాసినెట్టినావ్? ఈడు కొంప ఖాళీచేసేట్టు నేడు. మన యాపారం వట్టేట ముంచేసేటట్టున్నాడు" తాగిన మైకంలో క్రింద కూర్చున్న వాడు అస్పష్టంగా అంటున్నాడు. నా గురించేనని అర్థమయ్యింది.

"మన ఖర్మరా! నువ్వు బయటుండి హడావుడి చేసినా, నేను లోపలుండి పిరికి మందు పోసినా - వాడు మొండి ముండాకొడుకు. కదిలేటట్టు లేడు"

"అంటే! మన యాపారాలు—యవహారాలు మరో చోటికి మార్చేయాలా ఏటి బాబూ?"

"నువ్వు నోర్మూయ్‌రా! మంచిగా ఖాళీ చేస్తే చేసాడు-లేకపోతే వీడో లెఖ్ఖా! ఏదో దెయ్యాల కొంప అంటే దీని జోలికి ఎవరూ రారు కదా! మనం ఎవరి దృష్టిలో పడకుండా యాపారం నడుపుకోవచ్చు అనుకున్నాంగానీ. సరే, వాడు మర్యాదగా దెయ్యం పేరుమీద ఖాళీ చేస్తాడు. లేదా- ఆ దెయ్యం మూలంగా రక్తంకక్కుకు చస్తాడు. ఏమంటావ్?" అన్నాడు నవ్వుతూ కుర్చీలో కూర్చుని గ్లాసులు ఖాళీ చేస్తున్న ఓ ఆకారం.

పరిస్థితి అర్థమయ్యింది. విజయ్ నాకేసి చూసాడు. ఇద్దరం కర్రి వెనుక గుమ్మం దగ్గరకెళ్ళి నెమ్మదిగా తోసాం. లోపల గడియ వేసిలేదు. నెమ్మదిగా తెరుచుకొంది. గదిలోకి వెళ్ళగానే టపటపా స్విచ్‌లు వేసాం.

కుర్చీలో సగం త్రాగిన గ్లాసుతో రామార్రావు.

క్రింద— సగం ఖాళీచేసిన బాటిల్స్‌తో అర్జయ్య.

చుట్టూ— టేప్‌రికార్డర్లు, వాచీలు, ట్రాన్సిస్టర్స్, సిగార్ లైటర్స్ వగైరా విదేశీ వస్తువులు.

రామారావు ఆశ్చర్యంనుంచి తేరుకుంటూ "నువ్వు ఊరెళ్ళలేదా?" అన్నాడు తడబడుతూ.

"నీ కథ ముగియందే" అన్నా సూటిగా చూస్తూ.

మరుక్షణంలో రామారావు, అర్జయ్య చేతులకు బేడీలు పడ్డాయి.

"నీకు కొంప చూపించి- నా కొంప ముంచుకున్నాకదటయ్యా" అన్నాడు రామారావు బాధగా — విజయ్ మెడ పట్టుకు గెంటుకు తీసుకెళ్తుంటే అంత దూరం వెళ్ళేదాకా చూస్తూండిపోయా.

మనిషి మరణించాక కొందరు తీరని కోర్కెలతో దెయ్యమయి తిరుగుతూంటారని అంటారు. బ్రతికున్న మనిషి కోర్కెల్ని తీర్చుకోడానికి దెయ్యాల్ని సృష్టించి త్రిప్పుతూంటారని ఇప్పుడర్థమయ్యింది.